# స్క్రిప్టు వదలని విక్రమార్కుడు

- బుల్లా పూర్ణచంద్రరావు

"అమావాస్య! అర్ధరాత్రి!

కన్ను పొడుచుకున్నా కానరాని కటిక చీకటి. ఊరంతా నిద్రలో జోగుతోంది. నల్లని మేఘాలు ఆకాశంలో భూతాల్లా తిరుగుతున్నాయి. ఊడలు దిగిన మర్రిచెట్లు తలలు పిచ్చి పట్టినట్లు ఊగుతున్నాయి "ఝుఁయ్"మని విసిరికొడుతున్న గాలి తాకిడికి.

"హ్రీం... భ్రీం... గ్రీం" శ్మశానంలో బేతాళుడి బొమ్మమీద కూర్చున్న మాంత్రికుడి పెదాలు దాటాయి మంత్రాలు.

ఎవరో దండించినట్లు వాతావరణం నిశ్శబ్దంగా మారింది. చీమ కదిలినా వినిపించే నిశ్శబ్దం! భయంకర నిశ్శబ్దం!

మంత్రాలు వల్లెవేస్తున్నాడు మాంత్రికుడు! భూమిలో నుండి నిటారుగా లేచింది ఓ ఆకారం. అది ఓ కన్నెపిల్ల శవం. మాంత్రికుడి పూర్తి ఆధీనంలో ఉంది ఆ యువతి శవం. "హ్రీం... భ్రీం... ఫట్..." వెంటనే ఆ యువతి పుర్రె పుచ్చకాయలా పగిలిపోయింది! పగిలిన పుర్రెతో ఆ నిశ్శబ్ద నిశీధిలో ఊరివైపు నడక సాగించింది మొండెం..."

కథలో లీనమై సీరియస్‌గా చెవుతున్నాడు అవ్వలరాజు.

ఎదురుగా సోఫాలో కూర్చున్న వరహాలరావు ఐస్ గడ్డమీద కూర్చున్నట్లు బిర్రబిగుసుకుపోయి వింటున్నాడు.

ఇంతలో గుండె లవిసిపోయేలా వినిపించింది భయంకరమైన ఆర్తనాదం. కథ చెబుతున్న అవ్వలరాజు ఉలిక్కిపడ్డాడు ఆ ధ్వని విని. వెంటనే కప్పలా ఎగిరి సోఫాలోని వరహాలరావుని బల్లిలా వాటేసుకున్నాడు.

"నీ యమ్మ కడుపు కాల! నడుం విరగొట్టావు గదర!" గట్టిగా వాటేసుకున్న అవ్వలరాజుని పొట్టలో గుద్దాడు వరహాలరావు.

"అమ్మో! ద... ద... దయ్యం!" అవ్వలరాజు గొంతులో నుండి నుడులు తిరుగుతూ వచ్చాయి మాటలు.

అంతలోనే మరొకసారి వినిపించింది భయంకరమైన ఆ ధ్వని.

అవ్వు డర్థమయింది వరహాలరావుకి అది వక్కింటి వాళ్ళ గేదె ఎదకొచ్చి చేసేగోలని. వెంటనే తేరుకొని ఆ మాటే చెప్పాడు అవ్వలరాజుతో.

"హమ్మయ్య! అది గేదా!" కొద్దిగా ఊపిరి పీల్చుకున్నాడు అవ్వలరాజు.

"ఓరే అవ్వలరాజూ! నీకు నేనే దొరికేనంట్రా ఈ మాయదారి దయ్యం కథలు చెవ్పటానికి. అయినా కథలు చెవుతూ దడుచుకునే పిరికి నన్నాసివి నీ కెందుకురా ఈ దయ్యాల కథలు!" కోపం ధ్వనించింది వరహాలరావు గొంతులో.

"రాయడమంటే పేవరుమీదే గదా అనుకున్నానండి. కానీ, ఒక వక్క ఇలా రాస్తుంటే ఇంకో వక్క దయ్యా లొస్తా య్యనుకోలేదండి." అమాయకంగా చెప్పాడు అవ్వలరాజు.

"ఓరేయ్ రాజూ! నే ననలే హార్టు పేషెంట్ని. ఈ దయ్యాల కథలు చెప్పి, న న్నెందుకురా దయ్యంగా మారుస్తావ్!" దేబిరింపుగా అన్నాడు వరహాలరావు.

వరహాలరావు ముఖాన్ని చూసి జాలిపడి ఆ రాత్రికి కథలు చెవ్పటం మానేసి, వక్క వీధిలోని తన రూం కెళ్ళిపోయాడు అవ్వలరాజు.

"ఓసేవ్ కాంతం! నామీద దయ చూవవే!" ఉదయాన్నే భార్యతో మొరపెట్టుకుంటున్నాడు వరహాలరావు.

"ఏం! ఇప్పుడు మీకేం తక్కువైంది?" సైరన్‌లా మోగింది కాంతమ్మ స్వరం.

"అదేనే... మీ తమ్ముడు గాని తమ్ముడు ఆ అవ్వలరాజుని ఇకనుంచైనా నాకు కథలు చెవ్పటం మానమని చెవ్పవే!" దీనంగా అన్నాడు.

"నర్లెండి! అవ్వలరాజంటే మీ కెవ్పుడూ అనూయే. మనం చేయలేని వనులు ఎదిటివాళ్ళు చేస్తుంటే ఏడవటం కాదండీ - కనీనం వాటిని చూసి నంతోషించటవన్నా నేర్చుకోవాలి."

"అది కాదే..."

"మీ రింకేమీ మాట్లాడకండి! అవ్వలరాజు నేవన్నా అంటే నే నూరుకోను." వరహాలరావు మాటల్ని మధ్యలోనే తుంచివేసింది కాంతమ్మ.

భార్య మాటలు విన్న వరహాలరావు ఇక ఎంత చెప్పినా ప్రయోజనం లేదని గ్రహించి, ముఖం ఓ మూరెడు జారేసుకొని ఆఫీను ముఖం వట్టాడు భారంగా.

ఆఫీనులో కూర్చున్నా డన్నమాటే గాని వరహాలరావు ఆలోచనలన్నీ అవ్వలరాజు చుట్టూతే తిరుగుతున్నాయి. 'ఏదో స్నేహితుడు కొడుకు గదా అని నహాయం చేస్తే... వెధవ... చివరికి తన బతుకుతోనే ఆడుకొంటున్నాడు. ఎలాగైనా నరే వీడి పీడ వదిలించుకోవాలి!' గట్టిగా నిర్ణయించుకున్న వరహాలరావు ఆలోచనలు ఒక్కసారి వెనక్కు మళ్ళాయి.

** ** **

నమయం సాయంత్రం.


అవ్పుడే ఆఫీను నుండి వచ్చి ఈజీ-ఛెయిర్‌లో ఏటవాలుగా వాలి పేవరు చూస్తున్నాడు వరహాలరావు. నన్నగా వాలిగ రెబ్బలా ఉండే వరహాలరావు వయను ఏభై, ఏభై అయిదు మధ్య ఉంటుంది.

"నమస్కారమండి."

పేవర్లో నుండి తల బయటపెట్టి ముక్కుమీదికి జారిన కళ్ళజోడులో నుండి చూశాడు వరహాలరావు.

ఎదురుగా ఓ యువకుడు. పాతికేళ్ళు నుమారుగా ఉంటాయి.

"సార్! మాది పాలకొల్లండి... నా పేరు అవ్వలరాజండి." వరిచయం చేసుకున్నాడు అవ్వలరాజు.



అప్పల్రాజు తండ్రి వెంకటరాజూ, వరహాల్రావూ చిన్ననాటి స్నేహితులు. ఉద్యోగ నిమిత్తం వరహాల్రావు హైదరాబాద్‌లో సెటిలయ్యాడు. కొత్తగా ఉద్యోగంలో చేరిన అప్పల్రాజు కూడా హైదరాబాదులోనే పోస్టింగ్ గయ్యాడు. అడపాదడపా కథలు రాసే అలవాటున్న అప్పల్రాజు ఎలాగైనా తన కథ ఒక్కసారైనా పత్రికల్లో పడాలని వరహాల్రావు దగ్గర కొచ్చాడు.

"ఇహ్హిహ్హి... అయితే... నువ్ మా వెంకటరాజు కొడుకు వన్నమాట." నెత్తిమీద ఓ జెల్లకాయ ఇచ్చాడు వరహాల్రావు.

"అవునండి." వినయం ఉట్టిపడింది అప్పల్రాజు గొంతులో.

కులాసా కబుర్లన్నీ అయిపోయాయి.

"ఆఁ... ఏమిటోయ్! పనిమీ దొచ్చావు?"

"ఏమీలేదండి! నేనూ... నేనూ..." రెండు చేతులూ నలుపుకుంటూ మెలికలు తిరుగుతున్నాడు అప్పల్రాజు.

"చెప్పవోయ్! సిగ్గెందుకు!" నెత్తిమీద ముద్దుగా ఒక టిచ్చాడు.

"అబ్బే! సిగ్గు కాదండి. నేనూ... కథలు రాస్తానండి." మూతి అంత ఓ పక్కగా పెట్టి చెప్పాడు అప్పల్రాజు.

"హి... హి... అయితే కథలు రాసే వాళ్ళంతా ఇలా మెలికలు తిరుగుతా రన్నమాట."

"కిస్‌స్స్‌స్..."

"ఏమిటోనేయ్! ఈ మధ్య ఇంట్లో ఎలుకలు ఎక్కువైనాయ్!" సోఫా కింద వెతుకుతున్నాడు వరహాల్రావు.

"అబ్బే! అవి ఎలుకలు కావండి!" 'కిస్‌స్స్‌స్' నవ్వాడు అప్పల్రాజు.

"మాయదారి ఎలుకలు మళ్ళీ వచ్చినట్లున్నాయ్." వంటింట్లో నుండి విసురుగా వచ్చింది కాంతమ్మ.

"ఇహీ... ఎలుకలు కాదు కాంతం. ఇతనూ... నా ఫ్రెండు వెంకటరాజు లేడూ..."

"ఓహెూ! వెంకటరాజా! రా, బాబూ, రా కూర్చో!"

"ఇతనూ - వెంకటరాజు కాదు కాంతం."

"ఏమండీ! మీ కేమైనా పిచ్చా? ఇప్పుడేగా ఇతను వెంకటరా జన్నారు." విరుచుకుపడింది కాంతమ్మ.

"ఇతను వెంకట్రాజు కాదే, వెంకట్రాజు కొడుకు!" జుట్టు పీక్కున్నాడు వరహాల్రావు.

"ఆ మాటేదో ముందే చెప్పొచ్చుగా!" మూతి మూడు వంకర్లు తిప్పింది కాంతమ్మ.

చల్లగా తను వచ్చిన విషయం చెప్పాడు అప్పల్రాజు. రెండు మూడు కథలు అచ్చువేయించాడు వరహాల్రావు.

ఇప్పుడు అప్పల్రాజు ప్రవర్తనలో చాలా మార్పు చోటు చేసుకుంది. తను చాలా రిజర్వుడుగా ఉంటున్నాడు. సిగరెట్లు మొదలుపెట్టాడు - రచయితలంతా తాగుతారని ఎవరో చెపితే.

ఇదుగో ఇక్కడనుండే మొదలయ్యాయి వరహాల్రావుకి తిప్పలు. తన కథలు అచ్చయిన మొదలు సినిమాలకి కథలు రాస్తానని

## లెగ్ షేకింగ్

బెల్జియం దేశంలో ఛార్లెస్ ఫెలూ 1830వ సంవత్సరంలో పుట్టాడు. అయితే ఇతనికి పుట్టుకతోనే రెండు చేతులూ లేవు. అంగవైకల్యం గల వారనేకమంది అపూర్వమైన ప్రతిభను కలిగి ఉంటుండటం మనం గమనిస్తూనే ఉంటాం. ఫెలూ కూడా చేతులు లేకపోయినా కాలి వేళ్ళతోనే కుంచె పట్టి బొమ్మలు గీయడం నేర్చుకున్నాడు. ఆయన గీసిన చిత్రాలన్నీ ఏవో సరదాగా గీసిన బొమ్మలు కాకుండా, అద్భుత కళాఖండాలుగా పేరు పొందాయి. చిత్రకారులు తమ చిత్రాలలో ఒక మూల తమ పేరు రాసుకోవడం పరిపాటి. ఫెలూ, తాను రచించిన ప్రతి చిత్రం కింద 'పెడిపిన్క్సిట్' అని బెల్జియం భాషలో రాసేవాడు. దీని అర్థం 'పాదాలతో చిత్రించింది' అని. ఆయనని బెల్జియం, రష్యా పాలకులు ఎంతగానో అభిమానించి ఆదరించారు. విశేష మేమిటంటే ఈ సామాన్య వ్యక్తికున్న ప్రముఖ స్నేహితులలో ముగ్గురు రాజులు, ఒక చక్రవర్తి ఉండేవారు.

పాశ్చాత్య సాంప్రదాయం ప్రకారం వ్యక్తులు కలుసుకున్నప్పుడు పరస్పరం కరచాలనం [షేక్‌హాండ్] చేసుకుంటారు. అది గౌరవాన్ని మర్యాదని సూచిస్తుంది. మరి చేతుల్లేని ఫెలూతో షేక్‌హాండ్ చేయడం ఎలా? అయినా సాంప్రదాయం వదులుకోకుండా ఇంతటి ఘనత కూడా తమ చేతితో ఛార్లెస్ ఫెలూ పాదాన్ని స్పృశించివారు. ఇందుకు వారే బిడియపడేవారు కాదు. పైగా సాక్షాత్తూ బెల్జియం రాజు అయితే "ఫెలూ పాదాన్ని స్పృశించడం మధురాతి మధురమైన అనుభూతి" అని పేర్కొనేవాడు.

ఇంతటి గౌరవం పొందిన చిత్రకారుడు వికలాంగులలో వేరెవరూ లేరంటే అతిశయోక్తి కాదు. ఈ ప్రతిభాశాలి 70 సంవత్సరాలు జీవించి, 1900 సంవత్సరంలో కన్ను మూశాడు.

-కె. ఆర్. కె. మోహన్

తయారయ్యాడు అప్పల్రాజు. తనకు తోచిన ప్రతి అర్థమైన కథా తీసుకురావటం, వరహాల్రావు చెవులో దూరి జోరీగలా గోల చేయటం. పాపం! వరహాల్రావు ఆఫీసు నుండి నరాసరి ఇంటికి రావటం మానుకొని చాలా కాలమైంది అప్పల్రాజుకు భయపడి.

** ** **

రాత్రి తొమ్మి దయింది.

అప్పుడే ఇల్లు చేరుతున్న వరహాల్రావుకి సోఫాలో యముడిలా కూర్చున్న అప్పల్రాజుని చూడగానే గుండె జారి కింద పడినంత పనైంది.

"అమ్మో! ఇప్పుడు వీడి కంట పడితే కథలని ప్రాణాలు తీస్తాడు. ఎలాగైనా వీడి బారినుండి తప్పించుకోవాలి." మనసులో తీర్మానించుకున్నాడు వరహాల్రావు.

ఇంటి పెరటివైపు గోడదూకి లోపలి కొచ్చింది ఓ ఆకారం. అడుగులో అడుగు వేస్తూ మెల్లగా, పిల్లిలా వంట గదివైపు వస్తోంది. వంట గదిలో ఉన్న కాంతం క్రీనీడలో కదులుతున్న ఆకారాన్ని చూసింది.


"అప్పుడే టైమయిందా! దొంగనచ్చినోడ." చేతిలోని అప్పడాల కర్రతో ఆ ఆకారం బుర్రమీద రంగు మనిపించింది కాంతమ్మ.


"అబ్బా!" గోడ కూలబడింది ఆకారం.

రెండో దెబ్బకు సిద్ధపడుతున్న కాంతమ్మ వెంటనే గుర్తు పట్టింది - ఆ గొంతు తన భర్తదేనని.

"అయ్యో! నా చేతులు విరిగిపోనూ, పాపిష్ఠిదాన్ని! మీమీదే చేయి చేసుకున్నాను." శోకాలు తీస్తోంది కాంతమ్మ.

"తన్నులు తిండి నేను గదే! ను వ్వెందు





కేడుస్తావు !'' మూలుగుతూ అన్నాడు వరహాల్రావు.

"చీకట్లో ఎవడో దొం గనుకొని మిమ్మల్ని కొట్టానండి.'' వెక్కి వెక్కి ఏడుస్తోంది కాంతమ్మ.

"ఇక ఊరుకోవే! నలుగురూ వింటే బాగుండదు.''

"బంగారం లాంటి రాజమార్గ ముండగా మీకిదేం బుద్ధండి. ఇలా దొంగతనంగా రావడం.''

"హి... హి... ఉత్తినే... ని న్నాటలు పట్టిద్దామని...''

"నర్లెండి, ఇక రండి.''

నెత్తిమీది బుడిపెను తడుముకుంటూ భార్య ననునరించాడు వరహాల్రావు.

నిద్ర నటిస్తూ మంచంమీది కెళుతున్నాడు వరహాల్రావు.

"సార్! ఈ రోజు మాంచి వెరైటీ క థొకటి చెప్పుకుందాం!'' సైంధవుడిలా అడ్డువడ్డాడు అప్ప్రల్రాజు.

"నాయనా రాజూ! నే ననలే హార్టు పేషెంటుని. ఈ పిశాచి కథలు వింటే... పాపం... మీ అక్క మెళ్ళో తాడు తెగిపోద్ది.'' సెంటిమెంటుమీద కొట్టాడు వరహాల్రావు.

"అయ్యో, అలాగాండి! అయితే ఈవేళ కేమీ వద్దులేండి.''

తన ఎత్తు పారినందుకు హాపీగా చంకలు కొట్టుకుంటున్నాడు వరహాల్రావు.

"ఏమిటండి! అలా చంకలు కొట్టుకుంటున్నారు.'' అనుమానంగా అడిగాడు అప్ప్రల్రాజు.

"ఏం లేదు నాయనా! నిద్దరొస్తే నే నంతే!'' రాని ఆవులింతలకోనం నోరు తెరిచాడు వరహాల్రావు.

"నే వెళ్తానండి'' అంటూ మళ్ళీ వెనక్కొచ్చాడు అప్ప్రల్రాజు.

"మళ్ళీ ఏమైంది నాయనా?''

"ఏమీ లేదండి! కొత్తగా సినిమా తీస్తున్న ఓ ప్రొడక్షన్ వాళ్ళు కొత్త రచయితలు కావాలంటూ ప్రకటించారు. మన వివరాలన్నీ ఇస్తూ ఈ రోజే వాళ్ళకు లెటర్ రాశాను.''

"అలాగా నాయనా! విష్ యూ బెస్టాఫ్ లక్!''

అప్ప్రల్రాజు హుషారుగా వెళ్ళిపోయాడు.

వరహాల్రావు ఆలోచనల్లో వడ్డాడు. ఆ బుర్రలో ఓ ఆలోచన తళుక్కున మెరిసింది.

వారం రోజులు గడిచిపోయాయి. ఓ రోజు అప్ప్రల్రాజు హఠాత్తుగా వచ్చి చెప్పాడు - ఆ సినిమా వాళ్ళు తనను రమ్మని లెటర్ రాశారని, ఆ సాయంత్రమే తను మద్రాస్ వెళ్తున్నానని.

తన పథకం నక్సెస్ అయినందుకు నంతోషంతో చంకలు కొట్టుకున్నాడు వరహాల్రావు.


న్వయంగా స్టేషన్ కెళ్ళి అప్ప్రల్రాజుని బండెక్కించాడు వరహాల్రావు. లాటరీలో లక్ష రూపాయలు వచ్చినంత నంబరంగా ఉంది వరహాల్రావుకి.

ఆ రాత్రి హాయిగా నిద్రపోయాడు. తెల్లారి ఉత్సాహంగా లేచి ఒళ్ళు విరుచుకుంటున్న వరహాల్రావు "స్టిల్లై''పోయాడు సోఫాలో కూర్చుని కబుర్లు చెపుతున్న అప్ప్రల్రాజుని చూసి.

"అవునండీ అక్కగారూ! ఎవడో దొంగవెధవ మనల్ని మోనం చెయ్యాలని ఇక్కడనుండే పోస్ట్ చేశాడు ఆ లెటర్ - ప్రయాణం మధ్యలో వరీక్షించి చూస్తే అర్థమయింది స్టాంపులు మీద ముద్రను బట్టి.''

"అవునా బాబూ! ఎంత మోనం... ఎవడో ముదనష్టపు వెధవ... పురుగులు వడిపోతాడు...'' శాపనార్థాలు పెడుతోంది కాంతమ్మ.

భయంకరమైన తన భవిష్యత్తును ఊహించుకుంటూ, బెడిసికొట్టిన తన పథకాన్ని తలుచుకుంటూ తేలు కుట్టిన దొంగలా దుప్పట్లో దూరాడు... పాపం... వరహాల్రావు. ★



ఫోటో: వై. కె. నాగేశ్వరరావు [సికిందరాబాదు]